RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ సోమవారం16.03.2026 సంపుటి : 03 సంచిక : 100 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Monday 16.03.2026 Volume: 03 Issue 100 Pages 08 Cost 5/

## రోహిత్‌రెడ్డి జైలుకు

**డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యేకు 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్‌కు పాజిటివ్ రక్త పరీక్షల్లో నిర్ధారణ అయిందన్న పోలీసులు



7లో..



# డ్రగ్స్ సవాల్

డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా టెస్ట్ చేసుకుందామా?

### కేటీఆర్‌కి టీపీసీసీ చీఫ్ సవాల్

7లో..

## డ్రగ్స్ టెస్ట్‌కి నేను రెడీ

### కేటీఆర్ కౌంటర్



'ఈగల్ టీమ్ దాడిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఆయనతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కొకైన్ తీసుకుంటూ పట్టుబడినందుకు తలదించుకోవాల్సిన ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. తిరిగి కాంగ్రెస్‌పైనే అభాండాలు వేస్తున్నాడు. రేపట్నుంచి అసెంబ్లీ సమావేశాలున్నాయి. శాసనసభ, మండలి సభ్యులం అందరమూ అసెంబ్లీ సాక్షిగా డ్రగ్స్ టెస్టు చేసుకుందామా?' అంటూ కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు.

# పాంచ్ ఎన్నికల నగారా



## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం

- కేరళ,అస్సాం,పుదుచ్చేరికి : ఏప్రిల్ 9న
- తమిళనాడుకు : ఏప్రిల్ 23 (ఒకేదశలో)
- బెంగాల్‌కు : ఏప్రిల్ 23,29న పోలింగ్ (రెండు దశల్లో)
- మే 4న అన్ని రాష్ట్రాల ఫలితాల విడుదల
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

6




దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగనున్నాయి. తమిళనాడులో కూడా ఒక దశలో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రం రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

తమిళనాడు, బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో మొత్తం 824 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17.4 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 6.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.70 కోట్లు, అసోంలో 2.50 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 2.19 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, దాదాపు 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. 126 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న అసోం అసెంబ్లీ పదవీకాలం మే 20న ముగియనుండగా, 30 నియోజకవర్గాలున్న పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగుస్తుంది. కాగా, 234 నియోజకవర్గాలున్న తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న, 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీ పదవీకాలం మే 23న, 294 స్థానాలున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న ముగియనుంది.

ఐదు రాష్ట్రాలు, యూటీల్లోని మొత్తం 824 శాసనసభ స్థానాలకు ఎన్నికలు

ఓటు వేయనున్న 17.4 కోట్ల మంది ఓటర్లు

షెడ్యూల్ ప్రకటనతో ఈ రాష్ట్రాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి

### వివాదాలపై స్పందించబోం..

ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు.

### అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే పలు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపురలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న, గుజరాత్, మహారాష్ట్రలోని మూడు శాసనసభ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనున్నట్టు చెప్పారు. మే 4న ఫలితాలు ప్రకటించనున్నట్టు వెల్లడించారు.

### ఈవీఎంల కంటే ముందే బ్యాలెట్ కౌంటింగ్

ఓట్ల కౌంటింగ్‌లో పారదర్శకత పెంచేందుకు పలు చర్యలు చేపట్టినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ పూర్తయ్యే రెండు రౌండ్లకు ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేస్తామని చెప్పారు. కౌంటింగ్ పూర్తయిన 72 గంటల్లోగా, ఎన్నికలకు సంబంధించిన మొత్తం గణాంకాలను ఈసీఐనెట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

### 22న రైతు భరోసా

## మొదటి విడత నిధులు



ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధులు విడుదల విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఈ మేరకు రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ. 3,590 కోట్లు బదిలీ చేయను న్నారు. రెండో విడతగా 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల అవ్వనున్నాయి. మూడు విడతల్లో కలిపి మొత్తంగా రైతుల ఖాతాల్లోకి సుమారు రూ.9 వేల కోట్లు చేరనున్నాయి.

## మతతత్వ శక్తుల మాయలో పడొద్దు



7లో..

**ఈ ప్రభుత్వం మనది నేను మీ సోదరుడ్ని**

**రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందులో రేవంత్**

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

**జనోదయ, హనుమకొండ, మార్చి 15:** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి వినియోగదారుడు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత తమపై ఎంతగానో ఉందని వరంగల్ జిల్లా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ సమితి అధ్య క్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మనం కొనే ప్రతి వస్తువుపై మనకు పూర్తి అవగాహన ఉండాలని వస్తువు నాణ్యతను బట్టి ఒక ఎమ్మార్పీ రేటు నిర్ణయించడం జరుగుతుందని ఎవరైనా ఎమ్మార్పీకన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే అవస్తువు బిల్లును మనం అట్టి షాపు యజమాని నుంచి పొందాల్సిందిగా గుర్తు చేశారు. ప్రతి వస్తువుపై మనం పన్నును చెల్లిస్తున్నామని, కనుక వస్తువు నాణ్యత గురించి అడిగే హక్కు ప్రతి వినియోగదారునికి ఉంటుందని గుర్తు చేశారు. మీరు కొనే ఏ వస్తువు కైనా నాణ్యత లోపం అనేది గమనిస్తే వెంటనే వినియోగదారుల హక్కుల ఫోరాన్ని ఆశ్రయించాలని వెంటనే సదర్ యజ మానిపై వినియోగదారుల ఫోరం నుండి కేసు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వినియోగదారునికి ప్రశ్నించే హక్కు తప్పకుండా ఉంటుందని ఇప్ప టికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విని యోగదారుల హక్కుల గురించి ప్రచా రం చేయాలని ప్రజల్లో



అవగాహన కల్పించాలని వారిలో చైతన్యం తీసుకువ చ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలని వినియోగదారుల హక్కులను కాపాడాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎర్రబెల్లి స్వర్ణ
## ప్రమాణ స్వీకారోత్సవానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

ఆదివారం గాంధీభవన్లో జరుగు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సుమారు 20 బస్సులలో 50 కార్లలో సుమారు 1500 మంది కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ నుండి బయలుదేరే బస్సులను జిల్లా డిసిసి అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బస్వరాజు కుమార్ స్వామి, పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, జిల్లా మహిళ




కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, ధూపం సంపత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, కార్యదర్శి కుసుమ వరుణ్, డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్ గోపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే ప్రభాకర్, కోదాటి అనిల్, జన్ను శ్యామ్, రాముల బాబు, తోట హరీష్, ఆరెల్లి రవి, ఖ్యాతం వేణు, ఎస్కే ఇమ్రాన్, ఎండి మస్తాన్, డివిజన్ అధ్యక్షులు కొమ్ము సందీప్, జన్ను వేణు, మంద సందీప్, బత్తుల వినోద్ రామ యాదగిరి, బాబు సీనియర్ నేతలు తోట బాల రాజు, సందెల దామోదర్, మార్త ఆంజనేయులు, వెల్దండి లక్ష్మణ్, రాచర్ల కుమార్, సుందరగిరి శ్రీనివాస్, కొమ్ము రాజకుమార్, చిరంజీవి, నటరాజ్ ఇతర సీనియర్ శ్రేణులు పాల్గొన్నారు.

## వినియోగదారులు
## ప్రతీ కొనుగోలుపై అప్రమత్తంగా ఉండాలి

**-వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 15**




ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సమాచార కేంద్రము వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో "వినియోగదారులు హక్కులు సాధించాలి" "వ్యాపార మార్కెట్లో అవినీతి, అక్రమాలను అంతమొందించాలి" అనే నినాదాలు చేస్తూ.. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వినియోగదారుల సమాచార కేంద్రం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. రశీదు ఉన్న ఏ వస్తువుకైనా, సేవకైనా అన్యాయం, అసౌకర్యం జరిగితే ఒక్క పైసా ఖర్చు లేకుండా (5 లక్షల వరకు) 90నుండి 150 రోజుల్లో ఖర్చులు వడ్డీతో సహా కన్స్యూమర్ కోర్టు (కమీషన్)లో పొందవచ్చు అని అన్నారు.వస్తువులలో నకిలీలు, కల్తీలు, ఎంఆర్పి ధర కంటే ఎక్కువ ఉన్న వస్తువులపై గడువు ముగి సిన తరువాత విక్రయించినా, మరియు ఫ్రిజ్ లు, కూలర్లు, ఏసీలు కొనుగోలు అనంతరం వారంటీ, గ్యారంటీ సమయంలో పాడైతే అమ్మకం దారు పట్టించు కోకున్నా, అలాగే ఆసుపత్రి సేవల్లో, ప్రయాణ సౌకర్యాల్లో బస్సు, రైళ్లు, విమానాల్లో లోపం జరిగినా సినిమా హాల్ లలో లోపం, విద్యుత్ ఇన్సూరెన్సులలో, ఇలా ఎక్కడ అన్యాయం జరిగినా మన జిల్లా వినియోగదారుల కోర్టు లో కేసు ఆన్ లైన్లో గానీ స్వయంగా గాని ఫిర్యాదు చేస్తే 90 నుండి 150 రోజుల్లో మనకు జరిగిన నష్టం, అన్యాయానికి అసలుకు పరిహారం, ఖర్చులు, వడ్డీలు, మనకు మానసిక బాధ కు అన్నీ కలిపి మనకు కన్స్యూమర్ కోర్టు (కమిషన్) ఇప్పిస్తుందని అన్నారు.జిల్లా వినియోగదారుల పుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మరియు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఏ వస్తువు కొన్నా సేవలు పొందినా రసీదు తప్పని సరి తీసుకోవాలని అన్నారు. వినియోగదారుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1915కు గాని, 1800 11 1915కు గాని వాట్సప్ 88000 01 915కు గాని సలహాలకు మరియు ఫిర్యాదు చేయాలనుకుంటే వాడ వచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కన్వీనర్ బోయిన వెంకటస్వామి, వెంకట చారి, గణేష్, ఫిరోజ్ ఖాన్, కొమురయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ముఖ్యం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**జనోదయ, హనుమకొండ, మార్చి 15:**

అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే స్థానిక ప్రజల సహకారం కూడా అవసరమని, ప్రజలు సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 58, 9,10 వ డివిజన్లలోని సీసీ రోడ్డు, మురికి కాల్వల నిర్మాణ పనులను మొత్తం రూ.2 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను తాము రెండు సంవత్సరాల్లోనే వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటికి తక్షణ పరిష్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఐక్యత గీతం



**జనోదయ : హైదరాబాద్, మార్చి 15**

పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి
భావాల సేతువై మానవ హృదయములను కలిపె.

కులమత భేదముల కలుషిత చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున పరచె.

పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె.

సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్పుంది;
మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల అలంకారముకాదు–
ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత గీతమవుతుంది.

**రచన...**
**మంజుల పత్తిపాటి**
**యాదాద్రి భువనగిరి జిల్లా**

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎల్ ఓ సి కాపీ అందజేత**

**జనోదయ, హనుమకొండ, మార్చి 15:**
ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్) పేదల పాలిట వరం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల సాయి గణేష్ కాలనీకి చెందిన కడమంచి దీక్షిత అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ. 5 లక్షల విలువైన ఎల్ ఓ సి కాపీని ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్ ఓ సి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక ఎమ్మెల్యేగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్ ఓ సిల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్‌తో, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకర జీవితమే లక్ష్యంగా వైద్య శిబిరాలు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనోదయ, జనగాం, మార్చి 15:**
ఆరోగ్యకరమైన జీవితమే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జనగాం పట్టణ కేంద్రంలో గల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరో గ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ సందీప్ కు మార్ ఝా ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరికీ వైద్య పరీక్షలు చేసి, తీవ్ర స్థాయిలో చికిత్స అవసరం ఉన్న వారిని జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. అలాగే అవసరం అయిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మందులు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాలమణి మాట్లాడుతూ.. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తదనంతరం జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో పంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, శిబిరాన్ని నిర్వహిస్తున్న తీరు, అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. మహేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. అశోక్ కుమార్, 10వ వార్డు కౌన్సిలర్ నీరటి రజిని, డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్లు, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

**బర్కత్‌పురాలో రంజాన్ కిట్ల పంపిణీ**

**జనోదయ, కాచిగూడ, మార్చి 15:**
రంజాన్ మాసం కేవలం ఒక మతానికి చెందిన పండుగ మాత్రమే కాకుండా సమాజంలో సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుధన్నారు ఖైరతాబాద్(హైదరాబాద్ సెంట్రల్) జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. మోత రోహిత్ ముదిరాజ్, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దిడ్డి రాంబాబు. హైదరాబాదులో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించే గంగా– యమునా సంస్కృతిని రంజాన్ ప్రతిబింబిస్తుందని వారు అన్నారు. ఆదివారం అంబర్‌పేట్ బర్కత్ పురా డివిజన్, చాపల్ బజార్, కాచిగూడలో ఉన్న మస్తాన్ సాహెబ్ మస్జిద్‌లో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.



ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ఆడపడుచులకు అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అ భినందనీయ మన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రంజాన్ కానుకల పంపిణీ ద్వారా దుస్తులు అందజేయడంతో పాటు మస్జిద్‌లలో ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పరస్పర గౌరవాన్ని పెంపొందించి సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ పెద్దలు షాహిన్ భాయ్, కార్యదర్శి అఫ్జల్ భాయ్, జాయింట్ సెక్రటరీ కలీమ్ ఖురేషీ, అద్నాన్, అబ్దుల్ రహీమ్, ఇతర నేతలు వేణుగోపాల్, మల్లేష్, దీపక్, సాయి వెంకట్ పాల్గొన్నారు.

### పేదల సొంతింటి కల
# నెరవేర్చడమే లక్ష్యం
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**జనోదయ, పరకాల, మార్చి 15:**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజుర్గ్ గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షే మానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### రంజాన్ పండుగ పురస్కరించుకొని
# దుస్తుల పంపిణీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 15**
వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండాలని, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎంఎస్ పాషా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190







# క్రీడా వ్యాపారాన్ని అరికట్టాలి

**సీపీఐజాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ కె.నారాయణ**

**జనోదయ, ఉప్పల్, మార్చి 16:**




క్రీడలను కార్పొరేట్ లాభాల కోసం కాకుండా యువత అభివృద్ధి కోసం వినియోగించాలన్నారు సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ కె. నారాయణ అన్నారు.ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ సీ గ్రౌండ్స్ లో 12నుండి 17వరకు నిర్వహిస్తున్న భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్(బీపీఎల్) టోర్నీ నాల్గవ రోజు కార్యక్రమంలో నారాయణ, కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ క్రీడలను కార్పొరేట్ లాభాల కోసం కాకుండా యువత అభివృద్ధి కోసం వినియోగించాలన్నారు. ఐపీఎల్ పేరుతో క్రీడాకారులను సంతలో సరుకుల్లా కొనుగోలు చేసే క్రీడా వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. దేశంలో క్రీడల అభివృద్ధి విషయంలో పాలక వర్గాలు అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. దేశ యువతలో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ, ప్రభుత్వాలు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మైదానాలు, శిక్షణా కేంద్రాలు, క్రీడా సదుపాయాలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. క్రీడలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు వాటిని కార్పొరేట్ లాభాల కోసం ఉపయోగించే విధంగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత క్రీడలు, విద్య, సామాజిక బాధ్యతల వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ యువతలో చైతన్యం కలిగించే మంచి కార్యక్రమమని ఆయన అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి మొలుగురం కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన సమస్యగా మారిందని, విద్యార్థులు మరియు యువత అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యలో ముందుండాలని వారు సూచించారు. యువతలో చైతన్యం కలిగించడానికి ఏఐవైఎఫ్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ నియోజకవర్గ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్,రాజ్ కుమార్, మహేష్, భాను, ఎన్ఎఫ్ఐడబ్ల్యు హైదరాబాద్ జిల్లా నాయకురాలు సక్రి భాయి, హరీష్ పాల్గొన్నారు.

# స్వచ్ఛత డ్రైవ్ ఇకముందు కూడా కొనసాగిస్తాం

**- రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**జనోదయ, గోదావరిఖని మార్చ్ 15:**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన స్వచ్చత డ్రైవ్ ఇక ముందు కూడా కొనసాగిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఆఖరి రోజు ఆదివారం " సన్ డే -- ఫన్ డే " థీమ్ తో గోదావరి ఖని పుష్కర ఘాట్ వద్ద నిర్వహించారు. సి డి ఎం ఎ కార్యాలయం , హైదరాబాద్ నుండి విచ్చేసిన జాయింట్ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి , డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ సహా పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది , మెప్మా సిబ్బంది కలసి నదిలో పేరుకు పోయిన చెత్త చెదారం తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ స్వచ్ఛతకు మారుపేరుగా రామగుండంనగరాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ పాలక వర్గం పని చేస్తుందని అన్నారు. ప్రజలందరూ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు లక్షలాది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించడానికి రామగుండం రానున్న దృష్ట్యా తగిన ఏర్పాట్ల కొరకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సర్వే చేసి డి పి ఆర్ తయారు చేసి ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సుమారు రూ 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి పుష్కర ఏర్పాట్లు చేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. జాయింట్ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం నగరంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక అమలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు . గోదావరి నదీ తీరంలో ప్రతి నెలకు ఒక సారి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని అన్నారు. నదిలో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక నగరంలో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమస్తం ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారని అన్నారు.నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సుమారు 500 మంది స్వచ్చందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని నదిలో పడవేసిన వ్యర్థాలని ఏరి సంచీల్లో నింపి ట్రాక్టర్లతో డంపింగ్ యార్డ్ తరలించారు. నగర మేయర్ మహంకాళి స్వామి ఆద్యంతం సూచనలు ఇస్తూ అందరినీ ఉత్సాహపరుస్తూ కార్యక్రమం ముందుకు నడిపించారు. డిప్యూటీ మేయర్ , పలువురు కార్పొరేటర్లు , అదనపు కలెక్టర్ కూడా పలుగు , పార చేత పట్టి ఈ ప్రక్షాళన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో ప్రతినిధులు రాజేందర్ , సారయ్య నేతృత్వంలో అందరికీ అల్పాహారం వడ్డించారు. కాగా కార్యక్రమం జరుగుతున్న తీరును రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్.రాజ్ ఠాకూర్‌కు మేయర్ ఫోన్‌లో వివరించారు. ఈ సంధర్భంగా జాయింట్ డైరెక్టర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు . ఆతరువాత రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛదనంతో పాటు పచ్చదనం పెంపొందించడానికి తమ పాలక వర్గం కృషి చేస్తుందని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా పెంచి పోషించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు . పరిశ్రమల కాలుష్య, ఎక్కువగా ఉన్నందున పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . రామగుండం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా తమ పాలక వర్గం , అధికారులు పని చేస్తారని అన్నారు.ఆ తరువాత



రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తులను కాపాడడం వలన ఒక కుటుంబానికి ఆదుకున్నట్టవుతుందని అన్నారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అ తరువాత సప్తగిరి కాలనీలోని ఎస్ సి సోషల్ వెల్ఫేర్ స్కూల్. బి సి వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం , తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురు వీర , ఇ ఇ . పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ ఆంజనేయులు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ,అకౌంటెంట్లు రాజ్ కుమార్ , రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు . ఆర్ పి లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శివాని విద్యా సంస్థ

**-చర్యలు తీసుకోవాలని టీవీజెఎస్ డిమాండ్-**

**జనోదయ, మందమర్రి మార్చి 15:**
పట్టణంలోని శివాని స్కూల్‌ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండానే శివాని శ్రీ శ్రీరామ్ స్కూల్‌ను ప్రారంభించేందుకు యాజ మాన్యం ప్రయత్నాలు చేస్తున్నదని యాజమాన్యం ప్రయత్నాలను విద్యార్థి ఉద్యమాలతో తిప్పికొడతామని తెలంగాణ విద్యార్థి జన సమితి (టీవీజేఎస్) జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ "శివాని స్కూల్" పేరుతో నడుస్తున్న పాఠశాలను విద్యాశాఖ నుండి ఎలాంటి షిఫ్టింగ్ అనుమతులు లేకుండా, బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకముందే, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా "శివాని శ్రీ రామ్ స్కూల్" పేరుతో కొత్తగా స్కూల్ నిర్వహణకు సిద్ధమవుతు ముందస్తు అడ్మిషన్లు చేపట్టి విద్యార్థులను వారి తల్లి దండ్రులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిఓ నెం1 ప్రకారం కనీస మౌలిక వసతులు లేకుండానే, విద్యాశాఖ, స్థానిక సంస్థలు, ఫైర్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారుల అనుమతులు పొందకుండానే, ఒకే క్యాంపస్ లో స్కూల్, జూనియర్/డిగ్రీ కాలేజ్‌లను కలిపి నిర్వహిం చేందుకు ప్రయత్నాలు చేస్తూ, ప్రకటనలు, ఫ్లెక్సీల ద్వారా టీచింగ్, నాన్ - టీచింగ్ స్టాఫ్ నియామకాలు చేపడుతున్నా రని ఆయ న యాజమాన్యం తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహించడం వలన విద్యార్థుల భద్రతకు తీవ్రమైన



ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యాసంస్థపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా జరుగుతున్న అడ్మిషన్లు,టీచర్ల నియామకాలను, నిలిపివేసి సంబంధిత విద్యాసంస్థను సీజ్ చేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ప్లాస్టిక్ కన్నా ప్రమాదకరం

**డిసి సమ్మయ్య**

**జనోదయ : రాజేంద్రనగర్**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ప్లాస్టిక్ కన్నా ఎక్కువ ప్రమాదకరమైనవని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హుడా కాలనీ తో పాటు పలు కాలనీలలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అంతేకాకుండా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమవతి పేట్, కిస్మత్ పూర్ వార్డుల్లో శానిటేషన్ డిఈ రామచంద్ర రాజు, రాజేష్, డిపిఓ స్వాతి ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసి సమ్మయ్య మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే




లెడ్, మెర్క్యూరీ, క్యాడ్మియం మూలకాలు భూమిలో కలవడం వల్ల పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని చెప్పారు. రీసైక్లింగ్ ప్రాసెస్ ద్వారా ఈ వ్యర్థాలు భూమిలో కలవకుండా ఉం టాయని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ వేస్ట్ కలెక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. పాత మొబైల్ ఫోన్లు, చార్జర్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు మొదలగు ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు ఈ వేస్ట్ సెంటర్లలో అందించవచ్చని తెలిపారు. వీటిని స్వీకరించేందుకు కాలనీలలో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్లు, స్టాల్ల ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజ లు తమ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ సెంటర్లలో అందించి రివార్డు పాయింట్లను పొందవచ్చని సూచించా రు. ఈ కార్యక్రమంలో సి ఓ లక్ష్మణ్, ఎస్ హెచ్ జి మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**జనోదయ,సంగెం15 మార్చి:**
సంగెం మండల కేంద్రంలో రైతు వేదిక యం దు సంగెండ గీసుకొండ మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను జిల్లా కలెక్టర్ సత్యశారదాతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో అది



క దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేసిందని,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,మండల నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు ఘన సన్మానం

**జనోదయ, మందమర్రి మార్చి 15:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజులు) కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. మండలం లోని శంకరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడబ్ల్యూఎస్ సిబ్బందిని సర్పంచ్ పెరుమాళ్ళ వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలో పారిశుద్ధం పనులు మెరుగు పరిచినందుకు గాను కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి శానిటేషన్ కిట్లు అందజేశారు. అనంతరం పిహెచ్సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్, ఆశా కార్యకర్త తార, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణకు పుష్పగుచ్చం అందజేసిన జన్ను శ్యామ్



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 15**

మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆదేశాల మేరకు 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎర్రబెల్లి స్వర్ణకు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిల సమక్షంలో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన 25వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నేత జన్ను శ్యామ్ ఈ కార్యక్రమంలో జన్ను అనిల్, జన్ను కర్ణాకర్, బిస్సాక శీను, ఎ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళా కూలీ మృతి

**అనుమానాస్పద మృతిగా తండ్రి ఫిర్యాదు**




**జనోదయ :జైపూర్:** జైపూర్ మండలంలోని పౌనూర్ గ్రామంలో వి ద్యుత్ షాక్‌తో మహిళా రైతు కూలీ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మెడగొని అఖిల (27) పొలం పను లకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పౌనూర్ గ్రామానికి చెందిన తాటికొండ మల్లయ్యకు చెందిన పొలంలో కలుపు పనులు చేయడానికి అఖిలతో పాటు మరో ఐదుగురు మహిళా కూలీలు వెళ్లారు. ఈ సమ యంలో పొలం గట్టుపై ఉన్న బోరు పైపుకు తాకడంతో అఖిలకు విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయి కింద పడిపోయినట్లు సమా చారం. అక్కడ ఉన్న వారు వెంటనే ఆమెను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే తన కుమార్తె అఖిల మృతి అనుమానాస్పదంగా ఉందని మృతురాలి తండ్రి కొమురయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. కాగా అఖిలకు పౌనూర్ గ్రామానికి చెందిన మేడగొని శ్యామ్‌తో 2024లో వివాహం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు.

# మోగిన ఎన్నికల భేరి

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం

- కేరళ,అస్సాం,పుదుచ్చేరికి : ఏప్రిల్ 9న
- తమిళనాడుకు : ఏప్రిల్ 23 (ఒకేదశలో)
- బెంగాల్‌కు : ఏప్రిల్ 23,29న పోలింగ్ (రెండు దశల్లో)
- మే 4న అన్ని రాష్ట్రాల ఫలితాల విడుదల
- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం




**దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగనున్నాయి. తమిళనాడులో కూడా ఒక దశలో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రం రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29న ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.**

### అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే పలు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపురలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న, గుజరాత్, మహారాష్ట్రలోని మూడు శాసనసభ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనున్నట్టు చెప్పారు. మే 4న ఫలితాలు ప్రకటించనున్నట్టు వెల్లడించారు.

### పశ్చిమబెంగాల్

మొత్తం సీట్లు-294, మెజార్టీ మార్క్-147
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
టీఎంసీ-213, బీజేపీ -77, ఇతరులు-2

### తమిళనాడు

మొత్తం సీట్లు-234, మెజార్టీ మార్క్-118
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
డీఎంకే :159,అన్నాడీఎంకేం :75,
ఇతరులు: 0

### అస్సాం

మొత్తం అసెంబ్లీ స్థానాలు -126
మెజార్టీ -64 గత అసెంబ్లీ ఎన్నికల
ఫలితాలు:బీజేపీ-60 కాంగ్రెస్-29
ఇతరులు-37

### కేరళ

మొత్తం స్థానాలు-140, మెజార్టీ మార్క్-71
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
ఎల్డీఎఫ్-99,యూడీఎఫ్-41, ఇతరులు-0

### పుదుచ్చేరి

మొత్తం అసెంబ్లీ సీట్లు-30, మెజార్టీ -16
గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు
ఎన్డీయే-16 యూడీఎఫ్-9 ఇతరులు-5

**ఐదు రాష్ట్రాలు, యూటీల్లోని మొత్తం 824 శాసనసభ స్థానాలకు ఎన్నికలు**

**ఓటు వేయనున్న 17.4 కోట్ల మంది ఓటర్లు**

**షెడ్యూల్ ప్రకటనతో ఈ రాష్ట్రాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి**

### వివాదాలపై స్పందించబోం..

ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు.

### ఈవీఎంల కంటే ముందే బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి

ఓట్ల కౌంటింగ్‌లో పారదర్శకత పెంచేందుకు పలు చర్యలు చేపట్టినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈవీఎం కౌంటింగ్ పూర్తయ్యే రెండు రౌండ్లకు ముందే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తి చేస్తామని చెప్పారు. కౌంటింగ్ పూర్తయిన 72 గంటల్లోగా, ఎన్నికలకు సంబంధించిన మొత్తం గణాంకాలను ఈసీఐనెట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న, తమిళనాడు మే 10, అస్సాం మే 20, కేరళ మే 23, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగియనున్నది. బెంగాల్‌లో 6.4 కోట్ల మంది , తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.7 కోట్లు, అస్సాంలో 2.5 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

**న్యూఢిల్లీ, మార్చి 15 :** దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా భావిస్తున్న మరో ఎన్నికల ఘట్టానికి నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం షెడ్యూల్ ప్రకటించింది. దేశంలో అందరి దృష్టి కేంద్రీకృతమై ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29వ తేదీల్లో కేవలం రెండు దశల్లోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. తమిళనాడు, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషితో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని సీఈసీ పేర్కొన్నారు. కాగా, ఈ అన్ని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటిస్తారు. ఈ ఎన్నికలతోపాటు గోవా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు ఏప్రిల్ 9న జరగనుండగా, గుజరాత్, మహారాష్ట్రలో ఉప ఎన్నికలు ఏప్రిల్ 23న నిర్వహిస్తారు.ఎన్నికల జాబితాలో అనర్హులైన ఓటర్లను తొలగించేందుకు, అర్హులకు అవకాశం కల్పించేందుకు రాజ్యాంగంలోని 326 అధికరణ ప్రకారం ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) సవరణ చేపట్టినట్లు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాపై వివాదాలు, కేసుల గురించి తాను మాట్లాడబోనన్నారు. ఈ దేశ చట్టాలు, ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. తప్పుడు సమాచారం, డీప్ ఫేక్ వార్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని గమనించి ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. రాజకీయ పార్టీల, నేతల ప్రకటనల్ని తాము పట్టించుకోబోమని, వాటికి ప్రతిస్పందించలేమని అన్నారు. ఎన్నికలకు ముందు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడంపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విధాన నిర్ణయాలు తీసుకునే అధికారం ఉందని, కానీ.. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఏ నిర్ణయాన్నీ అనుమతించబోమని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ నూటికి నూరుశాతం పారదర్శకత ఉండేలా వెబ్ కాస్టింగ్ జరుగుతుందని, ప్రతి రెండు గంటలకోసారి పోలైన ఓట్ల సంఖ్యను ప్రకటిస్తామని చెప్పారు.

### బెంగాల్‌లో తొలిదశకు 30న నోటిఫికేషన్..

పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈ నెల 30న జారీ అవుతుందని సీఈసీ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఏప్రిల్ 6 చివరి తేదీ అని, ఉపసంహరణ ఏప్రిల్ 9 వరకు చేసుకోవచ్చని అన్నారు. ఏప్రిల్ 23న తొలి దశ పోలింగ్ జరుగుతుందన్నారు. రెండో దశకు ఏప్రిల్ 2న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఏప్రిల్ 9 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 23 అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29న రెండోదశ పోలింగ్ జరుగుతుందన్నారు. ఇక తమిళనాడు ఎన్నికలకు మార్చి 30న నోటిఫికేషన్ ప్రకటిస్తారు. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఏప్రిల్ 6 కాగా, ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 9. తమిళనాడులో ఏప్రిల్ 23న ఓటింగ్ జరుగుతుంది. కేరళ, అసోం, పుదుచ్చేరిలో ఎన్నికలకు మార్చి 16న నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 23.

### 17.4 కోట్ల మంది ఓటర్లు..

తమిళనాడు, బెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో మొత్తం 824 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17.4 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 6.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, తమిళనాడులో 5.67 కోట్లు, కేరళలో 2.70 కోట్లు, అసోంలో 2.50 కోట్లు, పుదుచ్చేరిలో 9.44 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 2.19 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, దాదాపు 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. 126 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న అసోం అసెంబ్లీ పదవీకాలం మే 20న ముగియనుండగా, 30 నియోజకవర్గాలున్న పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15న ముగుస్తుంది. కాగా, 234 నియోజకవర్గాలున్న తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న, 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీ పదవీకాలం మే 23న, 294 స్థానాలున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు మే 7న ముగియనుంది.

# రోహిత్‌రెడ్డి జైలుకు

**డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యేకు 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్‌కు పాజిటివ్.**

**రక్త పరీక్షల్లో నిర్ధారణ అయిందన్న పోలీసులు**

**చేవెళ్ల, మార్చి 15 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కటకటాల్లోకి వెళ్లారు. రోహిత్‌రెడ్డితోపాటు డ్రగ్స్ పార్టీలో పాల్గొని నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఈ ముగ్గురిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. డ్రగ్స్ పార్టీలో మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకోగా.. వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. వీరిలో ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే మహేశ్‌కుమార్‌తోపాటు మిగిలిన నిందితులందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించివేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌పై శనివారం రాత్రి ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు కలిసి దాడులు నిర్వహించడం, ఈ సందర్భంగా కాల్పులు కూడా చోటుచేసుకోవడం తెలిసిందే. కాగా, ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుపుకొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామున వారందరినీ ఫాంహౌస్ నుంచి తరలించిన పోలీసులు.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు కాకుండా ఫ్యూచర్ సిటీ పరిధిలోని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడే వారిని విచారించి.. ఆ తరువాత హైదరాబాద్‌కు తీసుకెళ్లి డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అయితే ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిందితులు ఎక్కడున్నారన్న అంశంపై హైడ్రామా కొనసాగింది. అసలు ఏం జరుగుతుందో తెలియకుండా పోలీసులు జాగ్రత్త వహించారు. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు గంట గంటకూ విచారణ నివేదికను సవరించారు.

**ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్..**

ఫాంహౌస్‌లో పార్టీలో పాల్గొన్నవారు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలియడంతో శనివారం రాత్రే అందరికీ యూరిన్ పరీక్షలు నిర్వహిచారు. ఇందులో రోహిత్‌రెడ్డితోపాటు మరికొందరికి పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించగా.. రోహిత్‌రెడ్డి, ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్‌తోపాటు రోహిత్‌రెడ్డి సోదరుడు రితేష్‌రెడ్డి, నమిత్‌శర్మ, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. నెగిటివ్ వచ్చిన వారిలో ఎం.రమేశ్, శ్రవణ్‌కుమార్, విజయ్‌కృష్ణ, సిలివేరి



శరత్‌కుమార్, ప్రియాంకరెడ్డి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా వ్యక్తుల మెటబాలిజం ఆధారంగా డ్రగ్స్ తీసుకున్నవారి శరీరంలో వాటి ఆనవాళ్లు యూరిన్‌లో ఆలస్యంగా బయట పడతాయని పోలీసులు చెబుతున్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టం ప్రకారం రక్త పరీక్షల నమూనాల ఆధారంగానే కేసులు నమోదు చేయాల్సి ఉందని, ఆ మేరకే కేసులు నమోదు చేశామని అన్నారు. తాము ఫాంహౌస్‌కు వెళ్లిన సమయంలో నమిత్‌శర్మ అనే వ్యక్తి కాల్పులు జరిపాడని, అయితే తుపాకీ లైసెన్స్ రితేశ్‌రెడ్డి పేరిట ఉందని, కాల్పులు జరపాల్సిందిగా రోహిత్‌రెడ్డి చెప్పారని పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణలపైనే ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు చెబుతున్నారు. వీరు ముగ్గురిని ఆదివారం రాత్రి రాజేంద్రనగర్‌లోని ఉప్పరిపల్లి మెజిస్ట్రేట్ ఎందుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఎంపీ మహేశ్ కుమార్‌తోపాటు మిగిలిన వారందరికీ పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చారు.

# డ్రగ్స్ టెస్ట్‌కు రెడీ

**ఇప్పటికే చాలాసార్లు చెప్పా**

**డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుంది**

**డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకం**

**డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణం**

**ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్:** డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులే మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగాన్ని బీఆర్ఎస్ కూడా తీవ్రంగా ఖండిస్తుందని కేటీఆర్ తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అక్రమంగా విక్రయించినా, వారికి ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సూచించారు. అయితే డ్రగ్స్‌కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణమైన రాజకీయాలు అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసును బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు వాడుతున్నారని విమర్శించారు.నేను ఎప్పుడైనా డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ పునరుద్ఘాటించారు. డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రతిపాదనను స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ముందుండి ఆదర్శంగా నిలబడాలన్నారు.ఇక, ప్రతి డ్రగ్స్ కేసులో తన పేరును వాడటంపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ఇకపై తన పేరును డ్రగ్స్ కేసులో అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులు ఇస్తామని హెచ్చరించారు.

# మతతత్వ శక్తుల మాటల మాయలో పడొద్దు

**ఈ ప్రభుత్వం మనది**

**నేను మీ సోదరుడ్ని**

**రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందులో రేవంత్**



**హైదరాబాద్, మార్చి 15 :** 'ఇది మన ప్రభుత్వం.. నేను మీ సోదరుడిని.. ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు కావాలి. మన అందరి మధ్యలో మంట పెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారు. వారి మాటల మాయలో పడొద్దు. హిందు, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు.. మన మందరం సోదరులం. మనం కలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది. రాష్ట్ర మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందుకు హాజరైన సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. విలువలు గుర్తు చేసే పవిత్ర మాసం రంజాన్ అన్నారు. ప్రజల్లో సఖ్యత భావం రావాలని, అన్ని మతాల మధ్య సామరస్యం కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు. ఇదే ఎల్బీస్టేడియంలో క్రికెట్ ఆడిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని, 4శాతం రిజర్వేషన్లలో కీలకపాత్ర పోషించిన షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుగా నియమించామని గుర్తు చేశారు. అలాగే, 8 మంది మైనార్టీలను వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమించామని, క్రికెట్ ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచిన మహ్మద్ సిరాజ్‌ను డీఎస్పీగా నియమించామని, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగంతోపాటు రూ. 2కోట్ల ఆర్థిక సాయం అందించామని సీఎం వివరించారు. ప్రతీ సంక్షేమ కార్యక్రమంలో మైనార్టీలకు సింహభాగం కేటాయిస్తున్నామని చెప్పారు. సోదర భావం, సమానత్వాన్ని బోధించే ఖురాన్‌ను చదవాలని, ఆచరించాలని సీఎం ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. సమీకృత గురుకులాలతో మైనార్టీలకు లబ్ధి జరగబోతోందన్నారు. 4శాతం రిజ్వేషన్లతో గత 18 ఏళ్లలో రాష్ట్రంలో 22 లక్షల మంది ముస్లింలకు లబ్ధి జరిగిందని, అనేకమంది ఉన్నత విద్య అభ్యసించారని చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 90 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే.. మైనార్టీలకూ లబ్ధి జరిగిందన్నారు. ప్రజల మధ్య గొడవలు సృష్టించేందుకు కొన్ని శక్తులు నిత్యం కుట్రలు చేస్తున్నాయని, రాష్ట్రంలో వారి ఆలోచనలు విజయవంతం కావని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని షబ్బీర్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా డ్రగ్స్ టెస్ట్ చేసుకుందామా?

**కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సవాల్**



**హైదరాబాద్, మార్చి 15 :** 'ఈగల్ టీమ్ దాడిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఆయనతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కొకైన్ తీసుకుంటూ పట్టుబడినందుకు తలదించుకోవాల్సిన ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ ఆర్.. తిరిగి కాంగ్రెస్‌పైనే అభాండాలు వేస్తున్నాడు. రేపట్నుంచి అసెంబ్లీ సమావేశాలున్నాయి. శాసనసభ, మండలి సభ్యులం అందరమూ అసెంబ్లీ సాక్షిగా డ్రగ్స్ టెస్టు చేసుకుందామా?' అంటూ కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. కేటీఆర్ బ్యాచ్ డ్రగ్స్‌కు అలవాటై అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. అందుకే గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి విసిరినట్లుగానే తానూ కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నానని చెప్పారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో డ్రగ్స్ సరఫరా యథేచ్ఛగా జరిగి యువతరం పాడైందన్నారు. తనలాంటి వారు కొడుకుల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెరిగిపోయిన డ్రగ్ కల్చర్‌కు అడ్డుకట్ట వేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను వేసిందన్నారు. ఈ క్రమంలోనే ఈగల్ టీమ్ దాడుల్లో రోహిత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు దొరికారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అయిన అలవాటును రోహిత్‌రెడ్డి మానుకోలేకపోతున్నాడని మండిపడ్డారు.

# మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణ

**జనోదయ, హైదరాబాద్**



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం గాంధీ భవన్‌లో మొగిలి సునీత రావు నుండి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందనీ,సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ఘనంగా కాన్షిరాం జయంతి



**జనోదయ, మందమర్రి మార్చి 15:**

బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) వ్యవస్థాపకులు కాన్షిరాం 92వ జయంతి వేడుకలు బిఎస్పీ నాయ కులు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కాన్షిరాం చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రసాయన శాస్త్రజ్ఞుని నుండి రాజకీయ శాస్త్రజ్ఞుడిగా మారి బహుజనులకు రాజకీయ అధికారం కట్టబెట్టాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించేందుకు బహుజన సమాజ్ పార్టీ ముందుకు సాగుతుంద న్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, జిల్లా ఇంచార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్ శెట్టి ప్రవళిక, నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య, కన్నం రవి, గోలేటి నారాయణ, అశోక్, షఫీ, గజ్జి వినయ్, నాగుల అనిల్ లు పాల్గొన్నారు.

# ఈనెల 17న ఆయుర్వేద వైద్య శిబిరం

**జనోదయ, మందమర్రి మార్చి 15:**



మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన వైద్యులు విశ్వ నాథ మహర్షి ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

# వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం**

**390 కోట్ల రూపాయలతో జల్ జీవన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మంచినీరు పథకం**

**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**

**జనోదయ : డి హీరేహాళ్ మార్చి 15**



వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం మరిచి అరాచక నియంత పాలన కొనసాగించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడం జరిగిందని తద్వారా ప్రజల గుణ పాఠంగా వైసిపి పార్టీని అదహపాతాళానికి సాగనంపారు ఇక రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడం కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్న నిజాన్ని గ్రహించిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం అందించడం జరిగినదని ఎమ్మెల్యే ప్రభుత్వ కాల్వ శ్రీనివాసులు అన్నారు ఎన్నికల ముందు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో పర్యటించి ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉన్నదని గ్రహించి ప్రతి గ్రామానికి మంచినీరు అందిస్తానని ఆనాడు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినదని ఈ హామీని నెరవేర్చడంలో భాగంగా నియోజకవర్గంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న దృఢ సంకల్పంతో జల్ జీవన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగినది అన్నారు జల్ జీవన్ కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గానికి 390 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆదివారం నాడు మండల కేంద్రం నందు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఇంత మాత్రమే అయినా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగినది అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వం కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలు తీవ్ర క్షోబను అనుభవించారాని తిరిగి ఆ ప్రజలకు కష్టాలను తీర్చడం కోసం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజునుండే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిందని అన్నారు కావున ప్రజలు కూడా రాబోవు రోజులలో ఆ వైసిపి ప్రభుత్వం చేసినటువంటి అరాచకాలను మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలని ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని తద్వారా ఈ రాష్ట్రానికి శనిగా దాపరించినటువంటి ఈ వైసీపీ పార్టీని ఈ రాష్ట్రం నుండి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ జల్ జీవన్ అనే మహత్తర కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 150 గ్రామాలకు నిరంతరాయంగా మంచినీరు అందించడం జరుగుతుందని అన్నారు తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గ ప్రజలు రాయదుర్గం నియోజకవర్గానికి తనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం జరిగినదని కావున ఆ ప్రజల రుణాన్ని తీర్చుకునేందుకు రాబోవు రోజులలో ఇంకను నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తద్వారా తాను చేసిన అభివృద్ధి రాబోవు 30 ఏళ్ల పాటు గుర్తుండే విధంగా చేసి చూపిస్తానని ఈ సందర్భంగా అన్నారు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క తెలుగుదేశం, బిజెపి, జనసేన, నాయకులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, పార్టీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, గంగాధర, మొండి మల్లికార్జున, మా కాశి వెంకటేశు, నాగయ్య లాయర్ రామకృష్ణ, నారాయణస్వామి, గోవిందు, వెంకటేశు,తిప్పేస్వామి, బసవరాజు,తదితరులు పాల్గొన్నారు


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావదిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం।। 9618616110


Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# ఇంటర్ విద్య ఇంటర్న్ విద్యగా మారాలి



## కమిషన్ సిఫారసులు అసంపూర్ణం

విద్యలో నాణ్యత లోపించడం ఒక సమస్య అయితే, విద్యలో ఉన్నత స్థాయికి జరగవలసిన కొనసాగింపు మరొక పెద్ద సమస్య. పాఠశాల వయస్సులోనే జరుగుతున్న డ్రాపవుట్లను నిరోధించడానికి అటు కేజీబీవీలు, ఓపెన్ స్కూల్ వంటి నమూనాలను నిర్వహిస్తుండగా, పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ కు రవాణా కావలసిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో 80,000 నుండి 1,00,000 వరకు పడిపోతున్నది. అంటే సుమారు 5వ వంతు. దీనికి గల కారణాలను కమిటీ పరిశీలించినట్లు, పరిశోధించినట్లు కనిపించలేదు. ఉద్యోగ ఉపాధి కల్పనపై యువత అసంతృప్తిగా, నిరాశజనకంగా ఉండడమా? ఉన్నత చదువులు అందుబాటులో లేకపోవడమా? వారికి ఉపయోగపడే కోర్సులు లేకపోవడమా? వారికి చదువుకునే ఆర్థిక వసులుబాటు లేకపోవడమా? మద్యం డ్రగ్స్ వంటి మహమ్మారుల ప్రభావమా,? అన్న లోతైన అధ్యయనం జరగలేదు. పాఠశాల స్థాయిలో పబ్లిక్ స్కూల్ మరియు ఆంగ్ల మాధ్యమాన్ని అంతిమ పరిష్కారం అని తీర్పించినట్లుగా, విద్యాహక్కు చట్టం వయోపరిమితిని 3 -18 ఏండ్లకు పెంచి బలవంతంగా ఇంటర్ చదవాలని తుది నిర్ణయానికి వచ్చినట్లుగా కనపడుతున్నది. అది అనివార్యమే, కానీ కారణాలను కనుగొనకుండా పరిష్కార మార్గాలను నిర్వచించడం అత్యంత అవివేకం, అశాస్త్రీయం అనిపించుకుంటుంది. ఇప్పటికే ప్రైవేటు, అన్ ఎయిడెడ్ కళాశాలల్లో 68 శాతం, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 10 శాతం మంది విద్యార్థులు చదువుతుండగా, మిగిలిన 22 శాతం గురించి అంతలా ఆలోచించడం ఎందుకు అనుకున్నారో తెలియ రాలేదు.

జీవితంలో అత్యంత కీలకమైన వయోదశ, విద్యా దశ, మానసిక దశ అయిన ఈ విద్య గురించి తల్లిదండ్రులు మరియు పిల్లలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారని చెబుతూ, ఆర్థికంగా తల్లిదండ్రులు నడ్డి విరుస్తున్న దశ కూడా ఇదేనని వ్యాఖ్యానిస్తూ పాఠశాల నుండి కళాశాల ట్రాన్సిషన్ గురించి దృష్టి సారించకపోవడం పెద్ద లోపం. అయితే వారి సూచనలు ఒకటి ప్రైవేట్ రంగాన్ని నియంత్రించడం, రెండవది ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం అనే దిశగా సాగాయి.

**స్థితిగతులు** : తెలంగాణలో అత్యధికంగా ఇంటర్ విద్య కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే ఉందని, వారి నిర్వహణ వాణిజ్య కోళ్ల పరిశ్రమ కంటే అధ్వానంగా ఉందని, కనీస వసతులైన గాలి వెలుతురు సైన్స్ ల్యాబులు ప్రాక్టికల్స్ ఆటలు పాటలు సహపాఠ్య అంశాలు అసలే లేవని, కంప్యూటర్లు ఎక్కడా కనిపించలేదని, వసతి గృహాలు తిండి మరింత అధ్వాన్నమని, ఫీజులు మాత్రం రెండేళ్లకు గాను 3 నుండి 6 లక్షలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, అక్కడక్కడ తిండి హాస్టల్ రవాణా దీనికి అదనమన్నారు. అత్యున్నత ఐఐటి జి, నీట్ నిమిత్తం ప్రతిభ మేరకు బ్యాచులు చేయడం సర్వసాధారణమన్నారు. కొన్ని కోర్సుల్లో ప్రవేశాల సంఖ్య రాష్ట్రంలో రెండు అంకెల సంఖ్య దాటలేదన్నారు. వాటికి డిమాండ్ పెరగడానికి ఎలాంటి సూచనలు లేవు. కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ పాఠ్యప్రణాళికను ఒకే నెలలో క్రాష్ కోర్సుల మాదిరిగా నడుపుతున్నారన్నారు. కానీ ఎక్కడ ఇంతవరకు దిద్దుబాటు చర్యలు కనిపించలేదు. బహుశా కమిషన్ సిఫారసులు అమలు అయ్యేదాకా ఇలాగే ఉండాలేమో? ఆ కళాశాలల పత్రిక ప్రకటనలు, హోర్డింగులు తప్పుడు ప్రచారం చేయడాన్నీ కమిషన్ గుర్తించిందని చెప్పారు. కానీ చర్యలు మాత్రం శూన్యం.

అలాగే ప్రభుత్వ రంగ (జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్, కేజీబీవీ) కళాశాలలకు సరైన భవనాలు లేవని, ఉన్నవి శిథిలావస్థలో ఉన్నాయని, గదులు గ్రంథాలయాలు ల్యాబ్లు స్టాఫ్ రూమ్ లు, ప్రహరీలు, త్రాగునీరు కొరతగా ఉన్నాయన్నారు. అక్కడ అకాడమిక్ ఒత్తిళ్ళు విద్యార్థులను ఆత్మహత్యల వైపు మళ్ళిస్తున్నాయని రాశారు. అక్కడ మానసిక కౌన్సిలర్ల అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన కళాశాల అందుబాటు లేకపోవడం వల్లనే 24 శాతం మహిళలు వివాహ వయసుకు ముందే పెళ్లిళ్లు చేసుకుంటున్నారన్నారు.

**ప్రతిపాదనలు**: బీహార్, గోవా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మణిపూర్ మరియు రాజస్థాన్ బాటలో తెలంగాణ కోచింగ్ సెంటర్ల సంస్కృతిని కట్టడి చేయడం కోసం ఒక చట్టం తేవాలన్నారు. ఆయా సంస్థలు ఫీజు నియంత్రణ, సమయ నియంత్రణలు, వసతుల అందుబాటు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ప్రకటనలో మోసాన్ని నివారించే చట్టం చేస్తామన్నారు. పోటీ పరీక్షలైన ఐఐటి జి, నీట్, క్లాట్ వంటి కోచింగ్ నిర్వహణ చట్టబద్ధమైన సంస్థలకే అనుమతించాలని, జూనియర్ కళాశాలలకు ఉండకూడదన్నారు. మౌలిక వసతులు, వనరుల కోసం పెద్ద జాబితా తయారు చేశారు. పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఆటలు సాహపాఠ్య అంశాల నిర్వహణ ముఖ్యమన్నారు. వివరాలన్నీ ఆన్లైన్లో పారదర్శకంగా ప్రదర్శించాలన్నారు. ఫ్యాకల్టీ ప్రభుత్వంచే నిర్ధారించబడాలన్నారు.

**ఎప్ సెట్ రద్దు** : ఇది ఒక చిత్ర విచిత్ర ప్రతిపాదన. ప్రైవేటు కార్పొరేటు కళాశాలలను, కోచింగ్ సెంటర్లను ప్రభుత్వం నియంత్రించలేదని భావించి, చేతులెత్తేసి ఎలుకల బాధకు ఇల్లును కాలబెట్టిన చందంగా ఎప్ సెట్ను రద్దు చేయాలన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరపు పరీక్షలు తొలగించి, కేవలం 12 తరగతి మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్ మెడికల్ సీట్లు ఇవ్వాలన్నారు. అందుకోసం ఏకంగా భారత ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వం అడగాలని సిఫారసు చేశారు. ఇది ఎలా ఆచరణ సాధ్యం అవుతుందో వారికే తెలియాలి. ప్రస్తుత విధానం బట్టి విధానానికి అనుగుణంగా ఉందని, తార్కిక ఆలోచనలు, సృజనాత్మకతకు అవకాశం లేదన్న ఆకునూరి మురళి పోటీ పరీక్షల రద్దు అదేవిదానాన్ని బలపరుస్తుందని విస్మరించారు. ఇక ఇంటర్ పరీక్షల ప్రక్షాళనలో భాగంగా 50% వివరణాత్మక సమాధానాలకు, 50% బహుళ ఐచ్ఛిక సమాధానాలకు అవకాశం ఉండాలన్నారు. అయితే 50% మల్టిపుల్ ఛాయిస్ లో గెస్ వర్క్ తో ఇచ్చే సమాధానానికి తెర వేయాలని కొంగొత్త సూత్రీకరణ చేశారు. అలాంటి ప్రశ్నలు ఎలా తయారు చేస్తారో ఆ ఇంజనీర్ సారుకే తెలియాలి. ఉత్తీర్ణత శాతాన్ని 35 నుండి 40 శాతానికి హెచ్చించాలన్నారు. ఒక పరీక్ష పత్రాన్ని ఇద్దరు ఎవల్యుయేటర్స్ దిద్దాలని, వారిద్దరూ ఇచ్చిన సగటు 19 శాతం కంటే పెరిగితే మూడో మనిషి దిద్ధాలన్నారు. ఇవి కూడా ఒకరివీ ఒకరికి తెలియకూడదు అన్నారు. ప్రశ్నాపత్రాల ఎంపిక డిజిటల్ యంత్రాల ద్వారా జరగాలని, అందుకుగాను నిపుణులైన వారిచే ప్రశ్నల బ్యాంకు తయారు చేయాలని సూచించారు. ఇదంతా ఒక పిల్లల ఆటగా గోచరిస్తున్నది. 50 శాతం మల్టిపుల్ ప్రశ్నల సమాధానాలు ట్యాబ్ లలో చేయించాలన్నారు.

ఇక ప్రభుత్వ రంగ కళాశాలల లెక్చరర్ లకు ప్రతి ఐదేళ్ల కు ఒక వృత్తిపరమైన శాఖ పరీక్ష టిజిపిఎస్సి/టి ఈ ఎస్ ఏ ద్వారా నిర్వహించాలని, వారు విధిగా ఉత్తీర్ణులు అవ్వాలన్నారు. నాన్ టీచింగ్ నుండి ఓపెన్ డిగ్రీ అర్హతలు పొందిన వారిని, కారుణ్య నియామకాలు పొందిన వారిని లెక్చరర్లు, ప్రిన్సిపాల్లుగా పదోన్నతులకు అనర్హులు చేయాలన్నారు. ఈ లెక్కన సార్వత్రిక విద్య దుకాణం మూసేయాలన్నదే వారి అంతరంగంగా ఉన్నది.

**ఇంటర్ విలీనం:** ఇంటర్ విద్యను పాఠశాల విద్యను విలీనం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం జూన్ 2025 లో ప్రతి బడిలో 12 తరగతులు ఉండాలని నిర్దేశించినట్లుగా తెలిపారు. ఈ ఒక్క సూచన మాత్రం కేంద్ర ప్రభుత్వం నుండి సేకరించారు. 9 - 12 తరగతులకు బోధించు ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేక క్యాడర్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ లను ఆయా క్యాడర్ కు అర్హులను చేయాలన్నారు. భవిష్య నియామకాల్లో 9-12 తరగతులకు బోధించడానికి ఆయా సబ్జెక్టుల్లో ఆంగ్లమాధ్యమం చదివి 60 శాతం ఉత్తీర్ణత మార్కులు ఉన్న వారినే పరిగణించాలని, తెలుగు మీడియం వారు ఇకమీదట బోధనకు పనికిరారని తెలిపారు. టెట్ అర్హత తప్పనిసరి అని చెబుతూ, అది డిస్క్రిప్టివ్ తరహాలో ఉండాలని, ఆంగ్ల పరిజ్ఞానాన్ని సమగ్రంగా పరిగణించాలని, బీ ఎడ్ సెకండరీ (వారు కొత్తగా ప్రతిపాదించిన) కలిగి ఉండాలన్నారు. రాబోయే మూడేళ్ల వరకు తెలుగు మీడియంలో చదివిన వారికి మినహాయింపు ఇస్తామన్నారు. యూజీ, పీజీ మరియు బి.ఎడ్ లలో 60 శాతం అర్హత మార్కులు సాధించిన వారై ఉండాలన్నది కమిషన్ అభిమతం.

రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే కార్పొరేట్ సెక్టార్ ఈ సూచనలపై ఇంతవరకు ఎక్కడా ఊసెత్తలేదు. కనక ఇది ఒక లోలోపల రగులుకుంటున్న కుంపటిలా ఉందనిపిస్తున్నది. ఇప్పటికే సీఎం గారు ఈ విధానానికి గ్రీన్ సిగ్నల్ తెలిపినట్టున్నారు. నిన్నటి పత్రికలో ఇంటర్ విద్యను విలీనం చేస్తామని, రాబోయే సంవత్సరం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు తెరుస్తామని ప్రకటించారు. అయితే అన్నిటికి అన్ని ఆచరణకు నోచుకుంటాయా? కొన్ని పక్కన పెడతారా? అన్నది వేచి చూడవలసి ఉన్నది.

దాసరి శ్రీధర్
కరీంనగర్